

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 6 | జూన్ | 2025 | పేజీలు : 17



## సంక్షేమ పథకాలు ప్రజల్లో కి బలంగా తీసుక వెళ్లాలి

పార్టీకి పట్టుకొమ్మలాంటి నాయకులకు, నేతలకు సముచిత స్థానం

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్

పార్టీ నిర్మాణం, ప్రభుత్వ పథకాల ప్రచారం పై సమీక్ష సమావేశంలో పాల్గొన్న నేతలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , జూన్ 05, మేజర్ న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుక వెళ్లాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ నేతలకు సూచించారు. గురువారం హైదరాబాద్ గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి మిగతా 2లో..



## గణపేశ్వరాలయం గణపసముద్రానికి మహార్దశ



గణపురం జూన్ 05 మేజర్ న్యూస్ సూర్య: రాబోయే రోజుల్లో గణపేశ్వరాలయం కోట గుళ్లు గణప సముద్రం సరస్సుకు మహర్దశ పట్టనుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం కోట గుళ్ళు ఆలయ ప్రాంగణంలో 234 లక్షలతో అభివృద్ధి పనులకు గణపసముద్రం లో రూ.1128 లక్షలతో మిగతా 2లో..

రూ.234 లక్షలతో గణపేశ్వరాలయ ప్రాంగణం అభివృద్ధి

గణపసముద్రంలో రూ.1128 లక్షలతో కాటేజీలు, బోటింగ్, రెస్టారెంట్ ల నిర్మాణం

ప్రధాన రహదారి నుండి కోటగుళ్ల వరకు 40 ఫీట్ల సిసి రోడ్డు నిర్మాణం

ఆలయ అభివృద్ధికి రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




2 లో



2 లో

## అంగరంగ వైభవంగా సుదర్శన చక్ర ప్రతిష్టాపన

వేణుగోపాల స్వామి ఆలయంలో ఉట్టిపడిన ఆధ్యాత్మికత

వేద మంత్రాలతో హోమాధి కార్యక్రమాలు

## న్యాయ సేవా సంస్థల పర్యావరణ సైకిల్ ర్యాలీ

జిల్లా కోర్టు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు




3 లో



# సంక్షేమ పథకాలు ప్రజల్లో కి బలంగా తీసుక వెళ్లాలి



మొదటి పేజీ తరువాయి..

ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజ్ హాజరైనారు. పార్టీ నిర్మాణం, ప్రభుత్వ పథకాల ప్రచారం పై విశ్లేషణ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచారం పై చర్చించారు. అనంతరం పార్టీకి పట్టుకొమ్మలాంటి నాయకులను, నేతలకు సముచిత స్థానం , స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో కష్ట కాలం లో ఉన్న వారికే తొలి ప్రాధాన్యత , పార్టీలో కొత్త పాత కలయికతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం పై చర్చించారు. అనంతరం ఆమె నేతలను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, అయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సుదర్శన చక్ర ప్రతిష్టాపన



మహబూబాబాద్ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వందలాది మంది భక్తుల సమక్షంలో విమాన గోపురంపై సుదర్శన చక్ర పునః ప్రతిష్టోత్సవ కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చారణ ల నడుమ గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు కొనసాగిన సుదర్శన చక్ర పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీ నారాయణాచార్యుల నేతృత్వంలో పలువురు వేద పండితుల మంత్రోచ్చారణ లతో భక్తిభావంతో నిర్వహించారు. గురువారం తెల్లవారుజాము నుండి ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. మాల మస్త్రహవనములు, మహాపూర్ణాహుతి, శిఖర పునః ప్రతిష్ఠా, కుంభాభిషేకము, మూర్తి ఆరాధన, నివేధనలతో పాటు భక్తులకు మంగళా శాసనాలు, వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తి గీతాలతో భజనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యజ్ఞికులు శ్రీమాన్ ఉత్పల శ్రీ



కృష్ణమాచార్యులు, ఆలయ పూజారి గౌతమ్ పురోహిత్, వేదపండితులు గౌతమ్ , దత్తు, నిర్వాహకులు చాపల ఉషా బాపురెడ్డి, మొగిలి ప్రసాద్ రెడ్డి, సింగం మనోహర్, కొల్లూరి రవికుమార్, బోనగిరి గిరిధర్ గుప్తా, మేక ప్రవీణ్ రెడ్డి, పరకాల నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, కైరంకొండ లలిత, ఖలీల్, గాంతి మధుసూదన్ రెడ్డి, మొగిలి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపేశ్వరాలయం, గణపసముద్రానికి మహర్దశ

మొదటి పేజీ తరువాయి..

కాటేజీలు, బోటింగ్, రెస్టారెంట్ తో సహా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట గుళ్ళు గణప సముద్రం సరస్సు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని అందులో భాగంగానే నేడు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పాండవుల గుట్ట కొడవటంచ, మైలారం గుట్టలు, గణపేశ్వరాలయం కోటగుళ్ల గణపసముద్రం సరస్సులను కలుపుకొని టూరిజం హబ్ గా అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ప్రధాన రహదారి ఎన్టీఆర్ విగ్రహం నుండి కోట గుళ్ళు గేటు వరకు 40 ఫీట్ల సిమెంటు రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు



చేయడంతోపాటు భూపాలపల్లి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో కోటగుళ్ల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కోట గుళ్ళు గణప సముద్రం సరస్సులో చేపట్టే అభివృద్ధి పనుల నమూనాను టూరిజం అధికారులు ఎమ్మెల్యేకు చూపిస్తూ చేపట్టబోయే పనుల వివరాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఎంపీడీవో ఎల్



భాస్కర్ కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున గౌడ్, టూరిజం అధికారులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందాం






## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో శాంతి (పీస్) కమిటీ సమావేశాన్ని ఎర్పాటు చేసారు. ట్రై సిటి పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు, ప్రభుత్వ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో ముందుగా వివిధ మత పెద్దలు మాట్లాడుతూ వరంగల్ నగరంలో అన్ని మతాల వారు ఐక్యమత్యంతో ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపు కుంటామని, పండుగల సందర్భంగా ఎలాంటి సమస్యలు రాకుండా పోలీసులకు పూర్తి సహయ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ పరంగా పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు నిర్వహణకు తీసుకోవాల్సిన కార్యచరణ ప్రణాళికను పోలీస్ అధికారులతో చర్చిండం జరిగిందని తెలిపారు. ప్రతి ఏడాది జరిగినట్టే ఈ ఏడాది కూడా ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకుందామని అన్నారు. ప్రధానంగా ప్రజలు సామాజిక మాద్యమాల్లో వచ్చే వదంతులను నమ్మద్దొని, ఇలాంటి వదంతులు మీ దృష్టికి వస్తే పోలీసులను సంప్రదించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో ఎవరైన సోషల్ మీడియా వదంతులు ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైన చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడ తున్నట్లుగా సమాచారం ఉంటే పోలీసులకు తెలుపాలని వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. గతం లో ప్రజల నుండి పిర్యాదుల అధారంగా ఇలాంటి సమస్యలు రాకుండా ముందస్తూ జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ మట్లాడూతు పండుగ వేళ జంతు వ్యర్థాలను తరలించేందుకు ఉదయం నుంచే ఎక్కువ సంఖ్యలో మున్సిపల్ వాహనాల ను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపిలు జితేంద ర్ రెడ్డి, నర్సింహా రావు,నందిరాం నాయక్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట దర్గా పీఠాధిపతి, తెలంగాణ హజ్ కమీటీ చైర్మెన్ ఖుస్రూపాషా, తెలంగాణ ఆర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మతో పాటు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్,ఇన్స్పెక్టర్లు,మున్సిపల్, రెవెన్యూఅధికారులు పాల్గోన్నారు.

# న్యాయ సేవా సంస్థల పర్యావరణ సైకిల్ ర్యాలీ

### జిల్లా కోర్టు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు



వరంగల్ లీగల్: జూన్ 5: మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ ,హనుమకొండ జిల్లాల న్యాయ సేవ సంస్థల ఆధ్వర్యంలో జిల్లా కోర్టు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు సైకిల్ ర్యాలీని గురువారం వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్స్ బి.వి.నిర్మలా గీతాంబ, ఎ.పట్టాభి రామారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మల గీతాంబ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్యకరమైన, పచ్చని వాతావరణం మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలను కాపాడుకోవడంతో పాటు,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకున్నప్పుడు పర్యావరణ కాలుష్యాన్ని కొంతైనా అరికట్టగలమని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని



అరికట్టేందుకు అందరం కలిసి నడవాలని కోరారు. అలాగే పర్యావరణ ప్రాముఖ్యత గురించి, ప్రజలకు అవగాహన పెంచాలని ఇతర న్యాయమూర్తులను, న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొని, సహకరించిన ప్రతి ఒక్కరికి వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులతో సహా, కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ పి నారాయణ బాబు అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తులు బి.అపర్ణాదేవి, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు, న్యాయమూర్తులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, మెజిస్ట్రేట్లు, వరంగల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్, సైక్లిస్ట్ తేజా రెడ్డి, కె.యం.సి.ఎ.జె.టీం (వావ్ వరంగల్) పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులంతా జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు.

# బక్రీదు పండుగను ప్రశాంతంగా సజావుగా నిర్వహించుకుందాం

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య):బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో కోరారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి,లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ముస్లిం సోదరులతో హిందువులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోవధ నిషేధంగా పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలు వచ్చిన పరిష్కరించుకోవాలి కానీ వివాదాలకు చోటియ్యరాద న్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతుందని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని గోవులను రవాణా చేస్తే చర్యలు తీసుకుం టామన్నారు. పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య మెరుగు కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బక్రీదు పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు.ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, ఆర్టీవో సాయి చరణ్, మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు డోర్నకల్ మరిపెడ పి శాంత కుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, సంబంధిత మైనారిటీ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత




### జాతీయ రహదారిపై ర్యాలీ

### డిపిఓ దేవరాజ్

తాడ్వాయి జూన్ 5మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణాన్ని రక్షించడం మన అందరి బాధ్యతని డిపిఓ దేవరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నుండి సమ్మక్క సారలమ్మ ఆర్చి వరకు ర్యాలీ తీసి అనంతరం మానవహారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరు ఆదేశానుసారం మండల పరిధిలోని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు పెంచడం మనందరి బాధ్యత అని ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని వాటి వల్ల పర్యావరణానికి చాలా ముప్పు వాటిల్లుతుందని అలాగే మొక్కలు పెంచడం వాటిని రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. అందరికీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనావాణి, ఎంపీ ఓ శ్రీధర్ రావు,అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు, రాజశేఖర్, సతీష్ కుమార్, రవి ,ధర్మేందర్, సరిత గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవులు వద్దు... పార్టీలోనే ఉంటాం..

### పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన

### కార్యవర్గ సభ్యుల పదవులకు బీజేపీ నాయకులు రాజీనామా

గీసుగొండ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ నూతన మండల కమిటీలో తమకు తగిన గుర్తింపు ఇవ్వలేదని బీజేపీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు, ఏడాకుల రాజి రెడ్డి,ఉట్ల రసుధ రెడ్డి,బురుగుల యుగేందర్,ఆరకట్ల ప్రవీణ్,కోట శివ,మరిపుడి రోశయ్య,మరిపుడి శ్రీనివాస్ లు మండల కార్యవర్గ సభ్యులు పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.రాజీనామా పత్రాలను మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ కు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో ఎన్నో ఏళ్లనుండి కష్టపడి పనిచేస్తున్నామని,నూతనంగా పార్టీలోకి వచ్చిన కొందరు జిల్లా పదవులకోసం తమపై అబండాలు వేస్తూ తమను పార్టీలో ఎదగనీ యకుండా చేస్తున్నారని ఆరోపించారు.పార్టీలో ప్రాధాన్యత లేని పదవులు తమకు ఇవ్వడం తమను కించపరచడమేనని వారు తెలిపారు.తాము పదవులకు మాత్రమే రాజీనామా చేశామని బీజేపీలో కొనసాగుతామని స్పష్టం చేశారు.

## మొక్కలను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



చెన్నారావుపేట, జూన్ 5, మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, డి ఆర్ డి ఓ కౌశల దేవి ఆదేశానుసారం మండల పరిధిలోని గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ, ఉపాధి హామీ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏపీఎం ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, మండల సూపరిడెంట్ నరేందర్ మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బాధ్యతగా మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని తెలిపారు. వాటిని రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం అందరికీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ కటయ్య, శ్రీలత, సుజాత, మంజుల, మాణిక్యం, మహిళా సంఘాల తోటి కలిసి కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పింగళి మహిళా డిగ్రీ కళాశాలలో చేరండి



గీసుగొండ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు తమ కళాశాలలో చేరాలని కోరుతూ పింగళి మహిళా డిగ్రీ కళాశాల(అటానమస్) అధ్యాపకులు గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కళాశాల కరపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పింగళి కళాశాల అధ్యాపకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ప్రైవేట్ కళాశాలకు దీటుగా అన్ని వసతులు ఉన్నాయన్నారు.విద్యార్థినులు అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గీసుగొండ ఎఫ్ఎసి ప్రిన్సిపల్ చందా రమణాకర్, పింగిలి మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి,డిగ్రీ కళాశాల అధ్యాపకులు రేణుక,సువర్ణ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలి



## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, అధికారులు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, లక్ష్మీ రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోటీలను విజయవంతం చేయాలి

### ఏపీఎం ముక్కెర ఈశ్వర్



చెన్నారావుపేట, జూన్ 5 , మేజర్ న్యూస్ సూర్య :స్నేహ సంఘాల ఆధ్వర్యంలో బాలికల కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పోటీలను విజయవంతం చేయాలని ఏపీఎం ముక్కెర ఈశ్వర్ పిలుపునిచ్చారు.గురువారం మండల పరిధిలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సందర్భంగా స్నేహ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా ప్రత్యేక పోటీ కార్యక్రమాలను శుక్రవారం అన్ని గ్రామాల్లో నిర్వహించే డ్రాయింగ్ కాంపిటీషన్లో పర్యావరణం పర్యావరణ సమతుల్యత, ఓజోన్ పొరా సమస్యలు, హరితహారం లాంటి అంశాలు ప్రాస్ఫుటించే విధంగా చిత్రలేఖర ణ పోటీలకు పాల్గొని గెలుపొందిన విజేతలకు ఈనెల 10వ తారీఖున ఆయా గ్రామాలలో బహుమతులను అందజేస్తామని తెలిపారు . 12 సంవత్సరాలు పైబడిన వారి నుండి 18 సంవత్సరాలు వయసు గల బాలికలందరూ స్నేహ అంశాలపై వకృత్వ పోటీ, బాల కార్మికులు, బాల్య వివాహాలు, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, మొబైల్ వాడకం లాంటి అంశాలపై స్కిట్ కాంపిటీషన్ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని కోరారు .

### విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 5 (మేజర్ న్యూస్): ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను, విత్తన, ఎరువులు దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి



విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా దుకాణంలో పత్తి



విత్తనాలు కొనుగోలుకు వచ్చిన రైతును ఎన్ని సంవత్సరాల నుండి ఈ షాపులో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు, విత్తనాల నాణ్యత ఏవిధంగా ఉంది, రసీదు ఇస్తున్నారా.. అని అడిగి తెలుసుకొన్నారు. విత్తన కొనుగోలు రసీదులు జాగ్రత్తగా పొందుపరచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం రైతులకు వరం లాంటిది

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జాఫర్ ఘడ్, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారత రికారడ్స్ ఆఫ్ రైట్స్ యాక్ట్ ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.గురువారం జాఫర్గడ్ మండలంలోని కోనాయిచలం, చిల్పూర్ మండలం లోని చిన్న పెండ్యాలలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ఆర్డీవో తో కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. భూభారతి విశిష్టతను తెలియజేశారు. హెల్ప్ డెస్కుని వినియోగించుకోవాలని సూచించారు. దరఖాస్తులను నింపడంలో పొరపాట్లు చేయరాదని చెప్పారు. అధికారులు కూడా సంబంధిత లబ్ధిదారులతో ముందుగా మాట్లాడాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని, తద్వారా పరిష్కరించడం సులభతర మవుతుందన్నారు. రికార్డులలో ఉన్న తప్పులను సరి చేయడం జరుగుతుందని లబ్ధిదారులు కూడా సహనం పాటించాలని తెలిపారు. భూభారతిలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకు



కావలసిన పత్రాలను కూడా సమర్పించాలని పేర్కొన్నారు.ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ డీఎస్ వెంకన్న, రెవెన్యూ అధికారులు, సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సంగెం ,జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని. గురువారం సంగెం మండలం గవిచర్ల లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళలు, రైతులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ దినోత్సవం' సందర్భంగా రైతు వేదిక నుండి పల్లె ప్రకృతి వనం వరకు నిర్వహించిన ర్యాలీను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, గ్రామస్తుల్లో పర్యావరణ పరిరక్షణకు పాటించాల్సిన నియమాల గురించి సూచించారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో జలకాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాలుష్య నివారణకు ప్లాస్టిక్ నిషేధం పాటించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి పెంచాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఎంపిడిఓ రవీందర్, ఏపీఎం కిషన్,



మహిళలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరై, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా పబ్లిక్ గార్డెన్స్లో కలెక్టర్, డిఎఫ్ ఓ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అని అన్నారు. పారిశ్రామికరణ వల్ల భారతదేశంలో 1980లో ప్లాస్టిక్ దైనందిన జీవితంలో వినియోగించడం ప్రారంభమైందన్నారు. దీని వాడకం అత్యంత ప్రమాదకరమైనదని క్యాన్సర్ వంటి భయానక వ్యాధులు వస్తున్నాయన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే తిరిగి సనాతన ధోరణిలోకి వెళ్లి మన జీవన శైలిలో మార్పు తీసుకురావాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలించినప్పుడే పర్యావరణ దినోత్సవాన్ని సంతోషంగా జరుపుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాటించాల్సిన నిబంధన పై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్స్ వాడకం తో కలిగే నష్టాలను తెలియజేయాలన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు



ముందుకు రావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండేలా ప్రజల జీవన విధానంలో మార్పులు రావాలన్నారు. ప్రభుత్వం నుండి వనమహోత్సవాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి పచ్చదనం పెంచడం జరుగుతుందన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటానికి రోజువారి జీవితంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, దానికి బదులు వస్త్ర సంచులు, రీసైకిల్ అయ్యే పదార్థాలను వినియోగించాలని కోరారు.చిన్నారులతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి అనే అంశంపై హనుమకొండ వరంగల్ జిల్లాలోని విద్యార్థులతో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు జ్ఞాపికలతో కలెక్టర్ సన్మానించారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన ఎన్జీవో లకు కూడా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ఉమ్మడి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత, ఎన్ఐటి ప్రొఫెసర్, వేణు వినోద్, డాక్టర్ శ్రీనివాస్, గణేష్ ఈ కో కంపెనీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## సయ్యద్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



ధర్మసాగర్ రూరల్, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మ సాగర్ మండలం క్యాతంపల్లి పరిధిలోని సయ్యద్ నగర్ లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగు తుండగా వాటిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇప్పటి వరకు ఎంత ఖర్చయిందని, నిర్మాణ సామగ్రిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారని, ఎప్పటిలోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటారని లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, సంబంధిత శాఖ అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని గుట్టపై పర్యావరణ దినోత్సవ వేడుకలు

## ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన, వనభోజన కార్యక్రమం



ములుగురూరల్, జూన్ 5 ( మేజర్ న్యూస్ సూ ర్య) :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా దేవుని గుట్టపై కమిటీ ఆధ్వ ర్యం లో ప్రత్యేక కార్య క్ర మాలను నిర్వహిం చారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన కమిటీ, అటవీ శాఖ, తెలంగాణ జన విజ్ఞాన వేదిక, యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ (వరంగల్) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమం, ట్రెక్కింగ్/చిరు పర్వతారోహణ, అటవీ వృక్షాల పరిచయం, పక్షుల దర్శనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. దేవుని గుట్ట పరిసర ప్రాంతంలో అమలవుతున్న ఫ్రీ త్రీ ప్లాస్టిక్ విధానాన్ని పరిశీలించి, భక్తులు, పర్యాటకులు ప్లాస్టిక్ను వేయకుండా పర్యావరణాన్ని రక్షించే విధంగా అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణపై పాల్గొన్న ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించగా, వనభోజన కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ శంకర్, రిటైర్డ్ డీఎఫ్ఓ పురుషోత్తం రావు, దేవస్థాన కమిటీ అధ్యక్షులు వీరమనేని కిషన్ రావు, సభ్యులు అక్కల సంపత్, దొమ్మటి మల్లయ్య, డిఆర్ఓ రవికుమార్, ఎఫ్ఆర్ఓ శ్యాంసుందర్, బద్రి నాయక్, కె.యు. రిటైర్డ్ ప్రొఫెసర్, జన విజ్ఞాన వేదిక సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు గఫూర్, రవి గౌడ్, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జూన్ 05 మేజర్ న్యూస్:పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోప్లాస్టిక్కు చెక్ పెట్టండి , పర్యావరణాన్ని కాపాడలనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం' అనే నినాదంతో ప్రకటించారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వచ్చే అనారోగ్య సమస్యపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పర్యావరణ ప్రాధాన్యత, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, కెటిపిపి ఎస్ ఈ రామ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు దరఖాస్తు చేస్తుండగా రెవెన్యూ అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, ఆన్లైన్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా అర్జీల స్వీకరణకు ఏర్పాటు చేసిన వివిధ సహాయక కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల గురించి అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, ఎంపీడీవో అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# అర్హులకు అన్యాయం చేయం



గణపురం రూరల్ జూన్ 05 మేజర్ న్యూస్ సూర్య: అర్హులకు అన్యాయం చేయమని అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని, మొదటి విడతలో ఇళ్లు రానివారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ అన్నారు. గురువారం గణపురం మండలం గొల్లపల్లి, బస్వరాజు పల్లి, జంగుపల్లి, వెంకటేశ్వర్లపల్లి, ధర్మరావుపేట, నగరంపల్లి, కొండాపూర్, సీతారాంపూర్, అప్పయ్యపల్లి, కర్కపల్లి, మైలారం₹ గ్రామాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హౌసింగ్ పీడీ లోకీలాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తుంటే తాను(ఎమ్మెల్యే) భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను

**నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు**

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**జాబితాలో అనర్హులు ఉంటే వారి పేర్లు తొలగిస్తాం**

**మొదటి విడతలో ఇళ్లు రానివారు ఆందోళన చెందొద్దు**

**ఎవరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వొద్దు**

**ఇల్లు ఇప్పిస్తానని డబ్బులు అడిగితే నాకు చెప్పండి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ**



విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం



అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. రైతులకు దాదాపు రూ.21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ.500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, హౌసింగ్ పీడీ లోకిలాల్ ఎంపీడీవో ఎల్ భాస్కర్, హౌసింగ్ డిఈ అజ్మీర శ్రీకాంత్ ఏఈ తుల ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే దసరా ఇందిరమ్మ ఇళ్లలోనే జరుపుకోవాలి

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఇందిరమ్మ బిల్లు ఇప్పించే బాధ్యత నాది**

**అర్హులై ఇందిరమ్మ ఇండ్లు రానివారికి రెండో విడతలో కేటాయిస్తా**

**ఇందిరమ్మ ఇండ్ల బిల్లు కోసం ఎవరికి రూపాయి లంచం ఇవ్వద్దు**

**550 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ**



జఫర్ గడ్, జూన్ 5 మేజర్ న్యూస్ సూర్య: గత పది సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని ఇండ్లు మంజూరు ఆయన వారందరూ వచ్చే దసరా ఇందిరమ్మ ఇండ్లలోనే జరుపుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు: గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి 550 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరు అయిన 4కోట్ల 86లక్షల 40వేల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి పేద ప్రజలకు ఇస్తామని చెప్పి ఊదరగొట్టి ప్రచారం చేసుకున్నారని కానీ



కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ప్రతి నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇంటి నిర్మాణానికి మంజూరు పత్రాలు ఇచ్చిందని నాడు నాలుగు విడుదలగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం చేయనున్నదని తెలిపారు ప్రభుత్వం నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరు ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతన పూర్తిచేసుకుని వచ్చే దసరకు ఇందిరమ్మ ఇండ్లకు వచ్చే విధంగా



చూసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. ఇందిరమ్మ ఇండల అభ్యుదారులు బిల్లుల కోసం ఎవ్వరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వద్దని ఆయన సూచించారు బిల్లులు రాకుంటే నేరుగా తనను సంప్రదించాలని అన్నారు. ప్రతి 15 రోజులకోసారి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష చేసి ఇండ్ల నిర్మాణాన్ని చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు ఇచ్చే విధంగా తాను కృషి చేస్తానని తెలిపారు. గత పాలకులు ప్రభుత్వ పథకాలు డబ్బులకు అమ్ముకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందే విధంగా తాను తన పార్టీ నాయకులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డిఎస్ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్యా సురేష్, ఇల్లందుల బాబు, ఆయేషా బేగం, ఎంపీడీవో సుమన్, తాసిల్దార్ శంకరయ్య, ఉప తాసిల్దార్ అనిల్ బాబు, హౌసింగ్ అధికారులు పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ జూన్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో జరిగినవిగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.యన్నం సుధాకర్ రెడ్డి, సీతారావమ్మా దంపతుల ఆహ్వానం మేరకు విగ్రహప్రతిష్టపన వేడుకల్లో అతిథిలుగా పాల్గొన్నారు. అదేవిధంగా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి శ భట్టి నందిని ,ఈ వేడుకలకు, హాజరై శిలాధ్వజ శిఖర సహిత దేవాలయ ప్రతిష్ట వేడుకలో ఘనంగా గ్రామస్తులు నిర్వహించడం, అభినందనీయ మన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలానికి చెందిన బానిగండ్లపాడు గ్రామంలో గురువారం ఎంతో భక్తిశ్రద్ధలతో దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి సహిత శిలాధ్వజ శిఖర సహిత పరమేశ్వర, సుబ్రహ్మణ్య, గణపతి సహిత ఆదిత్యాది నవగ్రహ జంట నాగుల విగ్రహాలతో పాటు అశ్వత్థ వృక్షాల ప్రతిష్ఠను హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామం నాకు వ్యక్తిగతంగా చాలా దగ్గర. మా అత్తగారు ఈ ఊరిలోనే జన్మించారు. అలాంటి గ్రామంలో జరుగుతున్న పవిత్ర కార్యక్రమానికి హాజరై దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. నా జీవితంలో ఆధ్యాత్మికతకు ఎంతో ప్రాధాన్యం ఉందని దేవాలయాలు మనకు శక్తినిస్తుంది, మార్గనిర్దేశం చేస్తుంది. ఈ దేవాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా అని తెలియజేశారు. భట్టి నందిని వ్యాఖ్యానిస్తూ ఈ గ్రామం అభివృద్ధిలో ఝాన్సి రాజేందర్ రెడ్డి పాత్ర కీలకం అని గ్రామ అభివృద్ధికి కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని. ఈ ఆలయ ప్రతిష్ఠలో కూడా





వారి సహకారం ఎంతో ఉందని. ఇలాటి ఆధ్యాత్మిక కేంద్రముల ద్వారా సమాజం సత్సంప్రదాయాలను భావితరాలకు అందించవలసిన బాధ్యత



అందరిపై ఉందన్నారు. ఇక్కడి ప్రజల భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటే, ఎంతో ఆనందం అనిపించింది అన్నారు. ఝాన్సి రాజేందర్ ఇది నా సొంత గ్రామం. ఇక్కడ ఎన్నో సేవ కార్యక్రమాలు చేసాము సేవ చేయాలన్న ఆశ చాలా కాలంగా ఉందని ఈ ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయం చేయడం, నా ఊరికి సేవ అందించడం జీవితంలో ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధించవచ్చు. నా ప్రయత్నం కొనసాగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజల్లో, హోమ మహోత్సవాల్లో భాగమై భక్తిశ్రద్ధలు చాటారు. చివరిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.



## లక్ష్మి శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాప్ ప్రారంభోత్సవం

జనగామ టౌన్. జూన్ 05(సూర్య):జనగామ జిల్లా కేంద్రంలో హోల్ సేల్ ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు ను గురువారం వేమునూరి రాజేంద్రప్రసాద్ హోల్సేల్ రేట్లతో ప్రజల అభిమానం పొందిన షాప్ ను ప్రారంభించారు. షాప్ ఓపెనింగ్ కు జనగామ జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ సభ్యులను అందరిని ఆహ్వానించగా జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబాచారి. ఆధ్వర్యంలో జనగామ జిల్లా కార్పెంటర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వేమునూరు రాజేంద్రప్రసాద్ వ్యాపారం మంచి అభివృద్ధి పదంలో జరగాలని కోరారు. కార్పెంటర్ అందరూ తమ వంతు సహకారాలు ఉంటాయని తెలిపారు. జనగామలో ఇతర షాపుల వారి కంటే తగ్గింపు రేట్లు ఇస్తూ నాణ్యమైన వస్తువులను అందజేస్తానని వేమునూరు రాజేంద్రప్రసాద్ తెలిపారు. జన గామ జిల్లాలోని నూతన గృహములు కట్టుకునే యజమానులకు తక్కువ ధరకే ఫర్నిచర్, ముడి సామాగ్రిని అందజేస్తానని ఆయన పేర్కొన్నారు.



# వన మహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టాలి



### నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: వన మహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో ప్రభుత్వం నిర్దేశించిన 30 లక్షలు 50 వేల మొక్కలు నాటేందుకు వనమహోత్సవం లక్ష్యాలను , జల శక్తి అభియాన్, సీజనల్ వ్యాధులు వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. ఆయా శాఖల వారీగా లక్ష్యాలు రూపొందించుకొని రోజువారి నివేదిక అందించాలని తెలిపారు. ముందుగా వనమహోత్సవం పై మాట్లాడుతూ అటవీ శాఖలోను, అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలు, హాస్టల్స్, స్కూల్స్ , గ్రంథాలయాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు పశు వైద్య కేంద్రాలు ప్రభుత్వ భవనాలు, రైతు వేదికలు, అంగన్వాడి కేంద్రాలలో తప్పనిసరిగా మొక్కలను నాటింప చేయాలన్నారు. పంచాయతీ రాజ్ రహదారులు రోడ్లు భవనాల శాఖ రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని పేర్కొన్నారు. ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ చేపట్టాలని, ప్రతి మొక్క వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.బడిబాట నిర్వహించే గ్రామ సభలలో వన మహోత్సవం ఆవశ్యకత గురించి తెలియ చెప్పాలన్నారు.జాతీయ కుటుంబ లబ్ధి పథకం పై గ్రామ సభలలో తెలియ చెప్పాలని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు చనిపోయిన వారి వివరాలు స్వీకరించాలని తెలిపారు. సంపాదించే కుటుంబం పెద్దను కోల్పోతే ఆ కుటుంబం కష్టాల పాలు కాకూడదన్నది జాతీయ కుటుంబ లబ్ధి పథకం యొక్క లక్ష్యం అన్నారు. నిధులు సమృద్ధిగా ఉన్నందున అర్హులైన పేదలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.జల శక్తి అభియాన్ లక్ష్యాలను



సాధించాలన్నారు. ప్రతి ప్రభుత్వ సంస్థకు తప్పనిసరిగా వర్షపు నీరు ఇంకింప జేసేందుకు సోక్ పిట్ నిర్మించాలన్నారు.ఇంకుడు గుంతల నిర్మాణం కొరకు కలెక్టర్ కార్యాలయంలో నమూనా ఇంకుడు గుంతలు నిర్మించి అవగాహన కల్పించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పై మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి రాకూడదన్నారు. వర్షం కురిసిన మరుసటి రోజు నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. త్రాగునీటిని క్లోరినేషన్ చేయిస్తూ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. దోమలు ఎక్కువగా ఉన్న మురికి వాడలలో ఫాగింగ్ చేయించాలని కలెక్టర్ సూచించారు జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రులకు వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించాలని, అత్యధికంగా రక్త నమూనాలు సేకరించి ఎటువంటి మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో మాధురి షా, డిఆర్డిఎ పిడి వసంత డిపిఓ స్వరూప, డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జున రావు, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ ,పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్, ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ ,బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### ముప్పారం లోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ధర్మసాగర్ రూరల్, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులకు అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని 17 వ నెంబర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల బియ్యం వచ్చింది, ఎంత పంపిణీ చేశారు, ఏయే సమయంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు, కొత్త రేషన్ కార్డులు ఎన్ని వచ్చాయి, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పుల కార్డులు ఉన్నాయా అని డీలర్ కందుకూరి కమల ను కలెక్టర్ అడిగి





తెలుసు కున్నారు. రేషన్ షాప్ కు వచ్చిన బియ్యం బస్తా లను పరిశీలించారు. రేషన్ బియ్యం తీసుకునేందుకు అక్కడికి వచ్చిన కార్డుదారులతో కలెక్టర్ మాట్లాడారు. గత నెలలో వచ్చిన సన్న బియ్యాన్ని తీసుకున్నారా, ఎన్ని కిలోలు తీసుకున్నారు, సన్న బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అందజేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, తదితరులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.



### రెవెన్యూ సదస్సుల ద్వారా

## భూ సమస్యల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



సంగెం, జూన్ 05, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. గురువారంవరంగల్ జిల్లా సంగెం మండలంలోని కాపులకనపర్తి , పల్లారుగూడెం గ్రామాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ద్వారా భూసమస్యల పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటారన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజ్ కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

గీసుగొండ జూన్ 05 మేజర్న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.యూనియన్ బ్యాంక్ ఆవరణలో మురుగు కాలువల్లో చెత్తా చెదారంతో పేరుకు పోవడంతో మురుగు నీరు ముందుకెళ్లలేక రోడ్డుపై ప్రవహిస్తోందని స్థానికులు కత్తి వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులకు తెలిపిన ఎవరు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షం పడితే మురుగు నీరు బయటకి వచ్చి రోడ్డంతా మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లుతోందని వాపోతున్నారు.



# నెరవేరుతున్న పేదల సొంతింటి కల

## వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

## ఆనందంలో లబ్ధిదారులు



చెన్నారావుపేట, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతుంది. మొదటి విడతలో స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం గూడు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల సాయం అందిస్తోంది. అయితే ఈ పథకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేంతవరకు పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో చెన్నారావుపేట మండలంలో మొదటి విడతగా పైలెట్ ప్రాజెక్టు గ్రామం కింద పాత ముగ్ధంపురం గ్రామంలో 12 ఇండ్లు మంజూరు చేయగా. ప్రస్తుతం 5 భూమి పూజ చేసి, ముగ్గు పోశారు. రెండో విడత మండలంలోని మిగతా గ్రామాలకు కలిపి 500 ఇళ్లకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రొసీడింగులను అందజేశారు.

**ఆనందంలో లబ్ధిదారులు.**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పథకం నీరుగారిపోయింది. కేవలం కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే అందించిన అప్పటి ప్రభుత్వం ఆ తర్వాత పథకం కొనసాగింపులో తీవ్ర జాప్యం చేసింది . దీంతో ఇల్లు లేని నిరుపేదలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఏడాదిన్నర లోపే పేదలకు తీపి కబురు చెప్పింది. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక నుంచి డబ్బులు చెల్లింపు వరకు పైరావీలకు తావు లేకుండా



జాగ్రత్తలు తీసుకుంది. పేదల నుంచి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి స్థలమున్న పేదలకు ఇండ్లు నిర్మించుకునేందుకు సాయం అందిస్తుంది. ఈ క్రమంలో చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఎంపికైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేర కు ఇండ్ల నిర్మాణానికి ప్రొసీడింగులను అందజేశారు. స్థలం లేని పేదలకు సైతం రెండో విడతలో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇస్తుందని కాంగ్రెస్ సర్కార్ ఇది వరకే స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే నిర్మాణాలు సైతం మొదలు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం నెలకొంది.

ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టాలి..

మంజూరు అయిన ఇళ్లకు మార్కింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం త్వర త్వరగా చేపట్టి, ప్రభుత్వ సూచించిన కొలతల మేరకు నిర్మాణం చేసుకొని అధికారులకు సహకరించాలి. అలాగే లబ్ధిదారులు ఎంత వేగంగా పరిపూర్తి చేస్తే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయి.

ఎండి, శంషుద్దీన్ పాత ముగ్ధంపురం గ్రామ కార్యదర్శి

ఇన్ని రోజులు కిరాయికి ఉన్నాం...

చాలా రోజుల నుంచి ఇల్లు లేక కిరాయికి ఉంటున్నాం సొంతింటి నిర్మాణం ఇన్ని రోజుల నుంచి కలగానే మిగిలిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది, ఇళ్లు మంజూరు చేసి మా జీవితంలో వెలుగులు నింపిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం. అధికారులు సూచించిన మేరకు ఇల్లు నిర్మాణం చేపడుతాం..

గద్దల లక్ష్మి, లబ్ధిదారు

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

ఎలాంటి అవకతవకలు లేకుండా చాలా పారదర్శకంగా, పార్టీల భేదం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలానికి 500 ఇండ్లు కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదములు. లబ్ధిదారులు త్వర త్వరగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలి.

పాత ముగ్ధంపురం గ్రామ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి: తహసిల్దార్ నాగరాజు



కాటారం, జూన్ 05, మేజర్ సూర్య న్యూస్: గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహసిల్దార్ నాగరాజు సూచించారు. గురువారం మూడవరోజు రెవెన్యూ సదస్సులు చిదినేపల్లి లో తాసిల్దార్ నాగరాజు, ధన్వాడలో డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ గౌడ్ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో భూ వివాదాలు చీటిమాటికి పెరిగిపోవడంతో వాటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని అందులో భాగంగా గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజలు పాల్గొని తమ భూ వివాద సమస్యలను రాతపూర్వకంగా ఫిర్యాదులు దరఖాస్తులను అందజేయాలని వాటి పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని వెల్లడించారు. నిర్భయంగా ప్రజలు సమస్యలను ఫిర్యాదు రూపంలో ఇక్కడ తెలియజేయవచ్చునీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలి

## డి.ఆర్.డి.ఓ కౌసల్యా దేవి

## మచ్చాపూర్ లో ఘనంగా పర్యావరణ దినోత్సవం

గీసుగొండ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య)పర్యావరణాన్ని కాపాడుకునేం దుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని,పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని డి.ఆర్.డి.ఓ కౌసల్యా దేవి పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మచ్చాపూర్ గ్రామంలో మచ్చాపూర్ గ్రామములో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి,గ్రామములో ప్లాస్టిక్ వాడకంపై నియంత్రణ, మొక్కల పెంపకం పై ర్యాలీ నిర్వహించి,పర్యావరణ పరిరక్షణ పై గ్రామస్థులకు





అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ కౌసల్యా దేవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు.ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.కాగా మోతుకు ఆకులతో కూడిన విస్తారాకు ప్రత్యేకతను ఎంపిఒ పాక శ్రీనివాస్ లు వివరించారు.కార్యక్రమంలో డిపిఓ కటకం కల్పన,డి ఎల్ పి వో వేదవతి,మండల ప్రత్యేక అధికారి డి.సురేష్,ఎంపిడిఓ వెన్న కృష్ణవేణి, ఎంపిఓ పాక శ్రీనివాస్ లు,ఎపిఓ చంద్ర కాంత్,ఎపియం సురేష్ కుమార్,పంచాయితి కార్యదర్శి పి.సునిత,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

**జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్,**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి సూర్య చంద్రకళ**




ములుగు, సూర్యప్రతినిధి జూన్ 5 (మేజర్ న్యూస్): ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని ములుగు న్యాయ సేవ అధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి సూర్య చంద్రకళ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- ములుగు ఆధ్వర్యంలో జూన్, 14న శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ . వి.పి.సూర్య చంద్రకళ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా న్యాయవాదులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి.పి.సూర్య చంద్రకళ మాట్లాడుతూ ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించుటకు న్యాయ వాదులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కరించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్య లాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి.హెచ్. వేణుగోపాల్ చారి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ఎ.జి.పి. బాలుగు చంద్రయ్య, న్యాయవాదులు కొండి రవీందర్, రంగోజు సూర్యం ఓ.రాజేందర్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత




**న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన**

**న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 5 (మేజర్ న్యూస్) : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యర్యంలో ములుగు జిల్లా కోర్టు ఆవరణంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్, ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారితో కలిసి మా భూమిని రక్షించండి - ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఆపండి అనే పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో



న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి. కన్నయ్య లాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్. వేణుగోపాల్ చారి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ఎజిపి. బాలుగు చంద్రయ్య, న్యాయవాదులు కొండి రవీందర్, రంగోజు సూర్యం ఓ.రాజేందర్, పి.శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జె. మాధవి శీతల్, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

**చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తే గోవులు ఎలా భాగ్యనగర్ కు వస్తున్నాయి**

**రాజన్న సన్నిధిలో జరుగుతున్న గోమాతా మరణాలపై విచారణ చేపట్టాలి**

**భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్**



నర్సింహులపేట,జూన్05 సూర్య మేజర్ న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న గో హత్యలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని గో సంరక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ గో సంరక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.బక్రీద్ పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా వందలాది చెక్ పోస్టులు ఏర్పాటు చేసినప్పటికీ ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాకపోవడంతో ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు.గో సంరక్షణ చట్టాలు అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో వేములవాడ రాజన్న సన్నిధిలో సామర్థ్యానికి మించి ఉండాల్సిన చోట ఎక్కువగా ఉంచడం వల్ల వారంలో 26 గోవులు మృత్యువాత పడ్డాయని అన్నారు.వేములవాడ కోడల్ని కట్టే రుసుము భక్తుల నుండి 200 రూపాయలు టికెట్లు పెట్టి ఏటా 20 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నారని వీటి ద్వారా వచ్చే ఆదాయంతో ఏం చేస్తున్నారని విమర్శించారు.గోశాలల్లో ఉంచిన గోమాతలు ఎందుకు చనిపోతున్నాయో మరణాలపై విచారణ జరపాలని,చట్ట విరుద్ధంగా డంపు చేసి ఉంచిన గోవులను గోశాలలకు తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తే భాగ్యనగర్ కు గోవులు ఎలా వస్తున్నాయని అన్నారు.స్మగ్లింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లలో ఇప్పటివరకు ఎన్ని గోమాతలను పట్టుకున్నారని,వాటిని ఎక్కడ ఉంచారో అధికారికంగా చెప్పాలని ఆయన అన్నారు.హిందువుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంలో తెలంగాణ ప్రభుత్వం పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కన్నుల పండువగా బొడ్రాయి, ఆంజనేయ స్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు







నెక్కొండ, జూన్ 5: నెక్కొండ మండలం కస్నాతండా శివారు రాంనగర్ కాలనీలో బొడ్రాయి( గ్రామదేవత), ఆంజనేయస్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు కన్నుల పండువగా సాగాయి. సోమవారం నుండి మొదలైన ఉత్సవాలు బుధవారం ముగిసాయి. ఉదయం నుండి మధ్యాహ్నం దాకా పూజలు, హోమాలు సాగాయి. గణపతి ఏకాశీతిపద వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండల దేవతారాధన చేసి హోమాలు చేశారు. భూలక్ష్మి మహాలక్ష్మి సమేత భువనేశ్వర స్వామి వారికి, మూలమంత్ర హవనం నిర్వహించారు.పూర్ణాహుతి అనంతరం ఎంత విగ్రహ ప్రతిష్టాపన చేసి బలిహరణ చేశారు. నెక్కొండ పురోహితులు , శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాలు అర్చకులు బీబీఎన్ శాస్త్రి,వాస్తు జ్యోతిష వేద పండితులు శ్రావన్ శాస్త్రి, వాస్తు జ్యోతిష సిద్ధాంతి అన్వేష్ శాస్త్రి ఆధ్వర్యంలో బొడ్రాయి, ఆంజనేయస్వామి ప్రతిష్టాపన సాగింది. వైదిక క్రతువును కరీంనగర్ వేద పండితులు కొల్లాపురం సురేష్ శర్మ, విజయవాడ వేద పండితులు కల్లూరి కౌశిక్ శర్మ, హైదరాబాద్ వేద పండితులు దామెర హయగ్రీవాచార్యులు, భద్రాచలం వేద పాఠశాల అభ్యాసకులు ఎల్లాప్రగడ రిత్విక్ సాయిరాం, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాలు అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ, పురోహితులు వరప్రసాద్ శర్మ నిర్వహించగా ప్రతిష్టాపన కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా హోమాలు పూజలు కుంకుమార్చనలలో పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్ట కావడంతో కుటుంబ సభ్యులు బంధువుల రాకతో కస్నా తండా శివారు రామనగర్ లో పండుగ వాతావరణం నెలకొంది.











## పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### ఎంపీడీవో అడ్డూరి బాబు



కాటారం, జూన్ 05, మేజర్ సూర్య న్యూస్: ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్ట, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు భూమి రక్షణకు, ప్లాస్టిక్ను తరిమికొట్టేందుకు సిద్ధం కావాలని సూచించారు. భవిష్యత్తు కోసం నేడు మార్పు తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని పేర్కొన్నారు. పరిశుభ్రత, సాంస్కృతి, పచ్చదనం పట్ల మమకారం, భూమి పట్ల బాధ్యత ఉన్నప్పుడే భవిష్యత్తు తరాలకు జీవన అవకాశం కల్పించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షఫిర్ ఖాన్, పి ఆర్ ఏ పద్మలత, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....



## మృత్యువు లో వీడని బంధం

### రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి

డోర్నకల్ జూన్05: మేజర్ న్యూస్ (సూర్య)ఖమ్మం నగరంలో జరిగిన రోడ్డు





ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.డోర్నకల్ మండలం దుబ్బతండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త అజ్మీరా.బాల్య నాయక్(50) అతని కుమారుడు సాయి కుమార్ (18) వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్ళగా ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు వెళ్ళే మార్గంలో వెనుక నుంచి లారీ ఢీ కోనడంతో వారి ఇద్దరు లారీ క్రింద పడి మృతి చెందారు.బాల్య నాయక్ పై లారీ టైరు ఎక్కడంతో బాడీ నుజ్జునుజ్జయింది.మృతుడు సాయి కుమార్ ఖమ్మంలోని కృష్ణవేణి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లారీని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

## నేడే సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో ప్రజాకవి జి.వై.గిరి రాసిన రాబోయే రోజుల్లో పాట విడుదల




జనగామ టౌన్ జూన్ 05(సూర్య):-ప్రజాకవి జి.వై.గిరి రచించిన రాబోయే రోజుల్లో అనే అభ్యుదయ గీతాన్ని ఈనెల 6న సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేస్తున్నట్లు గురువారం జనగామలో నిర్వాహకులు తెలిపారు.ఐద దశాబ్దాల క్రితం జి.వై.గిరి రాసిన పాటకుజనగామలోని జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో లో ప్రముఖ సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ సంగీతాన్ని అందించారు. శుక్రవారం సాయంత్రం 5.30 నిమిషాలకు ఛానల్ యూట్యూబ్ లో విడుదల అవుతుంది. సిఇఓ, ప్రముఖ గాయకులు జి.కృష్ణ, గాయని గాయకులు మచ్చ రేష్మా, మారపాక దేవిక, అయిలా సొమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, రంగరాజు ప్రసాద్ తో కలిసి పాడారు. డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్ చేశారు. ఈ సందర్భంగా ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ సమకాలిక పరిస్థితులకు పాట అద్దంపడుతుందన్నారు. గతంలో ఛానల్ కార్యక్రమాలను వీక్షించి ఆదరించిన మాదిరిగానే ఈ పాటను ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) ఛానెల్ ను సబ్స్క్రైబ్ చేసుకుని లైక్,షేర్, కామెంట్ చేయాలని కోరారు.

# మూసివేసిన బడులను బడి బాటలో తెరిపించాలి..... టీపీజేఏసీ







మహబూబాబాద్ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లాలో 2024 -25 విద్యా సం.లో విద్యార్థులు నమోదు కాలేదనే కారణంగా 167 పాఠశాలను మూసివేశారు.వాటిని తిరిగి తెరిపించాలని మహబూబాబాద్ టీపీజేఏసి నాయకులు తెలిపారు.అందులో గిరిజన తండాలు, కోయగుంపు లలోనే 140 పాఠశాలలు ఉన్నాయనీ,మహబూబాబాద్ జిల్లా పూర్తిగా గిరిజన జనాభా అధికంగా గల జిల్లా,ఈ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నలుగురు గిరిజన శాసనసభ సభ్యులు ఉన్నారు.అయినా గిరిజన తండాలు, కోయగుంపులలోని పాఠశాలలే మూతపడటం శోచనీయమన్నారు.ఐదు నియోజకవర్గాల శాసనసభ సభ్యులు తమ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత విద్యాసంస్థల వరకు విద్యాస్థితి గతులను సమీక్ష చేయకపోవడం వల్లనే బడులు మూత పడ్డవాన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మూతపడిన 167 పాఠశాలలో నియోజక వర్గాలవారీగా మహబూబాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాలలో 350 పాఠశాలలు ఉండగా 50 పాఠశాలలు మూసివేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఏడు మండలాల్లో 329 పాఠశాలలు ఉండగా 78 పాఠశాలలను మూసేశారు. పాలకుర్తి నియోజకవర్గం లోని (తొర్రూరు,పెద్దవంగర) లో 82 పాఠశాలలు ఉండగా 12 మూసివేశారు.ఇల్లెందు నియోజకవర్గంలో (గార్ల బయ్యారం )లో 136 పాఠశాలలు ఉంటే 12 పాఠశాలలు మూత గురైనవి. ములుగు నియోజకవర్గం (గంగారం,కొత్తగూడ )లో 98 పాఠశాల ఉంటే 15 పాఠశాలలు మూతబడినవనీ తెలిపారు.మండలవారీగా పాఠశాలల సంఖ్య, మూతబడిన బడుల సంఖ్య వివరాలు..మహబూబాబాద్- (119)19..,కేసముద్రం (65),8..,గూడూరు (93),11..,ఇనుగుర్తి (28),8..,నెల్లికుదురు (55),4..,డోర్నకల్ (50),12..,కురవి (57),6..,మరిపెడ (100),36..,సీరోల్ (27),3..,నర్సింహులపేట (46),6..,దంతాలపల్లి (29),6..,చిన్న గూడూరు (20),9..,తొర్రూర్ (54),8..,పెద్దవంగర (32),4..,గార్ల (59),9..,బయ్యారం (77),3..,కొత్తగూడ (62),8..,గంగారాం (36),7...ఉన్నవి.ఈసారి బడి బాటలో మూసివేయబడిన 167 పాఠశాలల హాబిటేషన్స్ కు ఉపాధ్యాయులను బడి బాట కోసం డిప్యూటేషన్ చేస్తూ, ఆయా పాఠశాలలో బడి ఈడు పిల్లలు ఉంటే తల్లిదండ్రులను ఒప్పించి, వారి కోరిక మేరకు సౌకర్యాలు కల్పించి ఆ పాఠశాలలను తెరిపించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా తరపున జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖ అధికారి కి, శాసనసభ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈసారి బడి బాటలో మూసేసిన బడులు తెరిపించే ప్రణాళిక చేయకపోతే భవిష్యత్తులో మరొక 300 లకు పైగా పాఠశాలలను మూసివేసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు.కావున జిల్లా విద్యలో అభివృద్ధి కావాలంటే గిరిజనులలో ముఖ్యంగా ఇప్పటికే మహిళల అక్షరాస్యత తక్కువగా ఉందనే విషయం అందరికీ తెలుసు కాబట్టి గిరిజన ప్రాంతాలలో మూసివేసిన బడులను తేరిపించుటకు కార్యాచరణ, ప్రణాళిక ఏర్పాటు చేసి అమలుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిజేఏసీ జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, స్టేట్ కో కన్వీనర్ మైస శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్లుఎస్ కె.జానీ, ఎస్.విష్ణువర్ధన్, హెచ్.లింగ్య, పి.లక్ష్మయ్య, బి.చైతన్య.తదితరుల పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా రైతుల కళ్ళల్లో ఆనందం



### కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు -శంతన్ రామరాజు

మహబూబాబాద్ టౌన్ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య)భూభారతితో భూసమస్యలకు పరిష్కారం లభించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు శంతన్ రామరాజు అన్నాడు. గురువారం నాడు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామంలో భూభారతి సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది రైతుల సమస్యలు విని తగు సూచనలు చేశారు. అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వివరాలు సేకరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ధరణి పేరుతో ప్రభుత్వ భూములతో పాటు నిరుపేదల భూములు సైతం అన్యాక్రాంతం అయ్యాయని వాపోయారు. ధరణి అమలులో ఎన్నో అవకతవకలు జరిగాయన్నాడు. దశాబ్దాలుగా పట్టేదారుగా ఉన్నాకూడా పట్టాపాసు పుస్తకాలు ఇవ్వకుండా గత అదికారులు ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నాడు. గతానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభ్యత్వం భూభారతి చట్టం ద్వారా రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందని అన్నాడు. ఏగ్రామంలో చూసినా ఏ కుటుంబంలో చూసినా ధరణి చిచ్చు రైతులపాలిట శాపంగా పరిణమించిందని అన్నాడు. ప్రజలంతా తమతమ గ్రామాల్లో జరిగే సదస్సుల ద్వారా తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం పొందాలని పిలుపునిచ్చాడు. అనంతరం నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కు రైతులంతా ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి ఉప్పలయ్య, హరిసింగ్ నాయక్, చిట్టిమల్ల శ్రీనివాస్, బొమ్మరాజు కుమారస్వామి, ఆరే దయాకర్, కందుకూరి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వయసును పెంచితే నిరుద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది

### డి టి ఎఫ్ మండల అధ్యక్షులు రాజు



నెల్లికుదురుజూన్ 5 మేజర్ న్యూస్(సూర్య) ఉద్యోగ విరమణ వయసును పెంచితే నిరుద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని డి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులుమండల రాజు అన్నారు.గురువారం మండల కేంద్రంలోడిటిఎఫ్ మండల శాఖఆధ్వర్యంలోమండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన సమావేశంలో మండలఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, మంచాల సుధాకర్ మాట్లాడుతూప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసును 61 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల కు పెంచుతున్నట్లు పత్రికలలో సామాజిక మాధ్యమాలలోవస్తున్నవి చూచి ప్రభుత్వం వెంటనే ఇటువంటి ఆలోచన ఉంటే విరమించుకోవాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ అవకాశాలు సన్నగిల్లుతున్నాయనిఆవేదన వ్యక్తపరిచారు,వర్క్ అడ్జస్మెంట్ పేరుతోఉపాధ్యాయులను ఒక పాఠశాల నుండి వేరొక పాఠశాలకు తాత్కాలికంగా సర్దుబాటు చేయడంజూన్ నెలలో ఆపి ఆగస్టు మాసంలోచేపట్టాలని అన్నారు.పెండింగ్లో ఉన్న ఐదు డి ఏ లను చెల్లించి,పి ఆర్ సి నివేదికను తప్పించుకొని అమలు చేయుటకు,సిపిఎస్ రద్దు చేసిఓ పి ఎస్ ను పునరుద్ధరించుటకుపెండింగ్లో ఉన్న అనేక బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు హరి సింగ్,కార్యదర్శులు పుష్పనీలా,కే రామస్వామి,ఆర్ దేవేందర్,ఎల్ సవిత,జిల్లా కౌన్సిలర్లు యాదగిరి, రాజశేఖర్,ఆడిట్ కన్వీనర్ వినయ్ కుమార్ సభ్యులుఅమర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




మహబూబాబాద్ టౌన్ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య)ప్రతి గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ కె. నాగరాజ్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని జామండ్ల పల్లిలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి కార్యక్రమానికి సంబంధించి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల భూ సమస్యల పరిష్కరానికి చర్యలు చేపట్టిన్నట్లు తెలిపారు. మండలంలోని 25 రెవెన్యూ గ్రామాల్లో 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.హౌఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు విక్రమ్, ఎండి అబ్దుల్ రహీం, పంచాయతీ సెక్రెటరీ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్,హలింగస్వామి, మహేందర్ రెడ్డి, గోవర్ధన్, వెంకట్ రెడ్డి, సహదేవ్, ప్రసాద్ రవి, రైతులు పాల్గొన్నారు.

# "గో సంరక్షణ చట్టాలు అమలు చేయాలి, గోవులను రక్షించాలి"





### జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ వినతిపత్రం, నిరసన.

జనగామ టౌన్ జూన్ 05. (సూర్య):- గోవులను గోవంశాలను రక్షించడం మనందరి భాద్యత అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి డా.మోహనకృష్ణ భార్గవ అన్నారు. గురువారం ఉదయం విశ్వాహిందూ పరిషత్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు, అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ గోవు సకల దేవతా స్వరూపమని, గోవంశాన్ని రక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. విచ్చలవిడిగా గోవులు, ఎద్దులు, దూడలను అక్రమంగా రవాణా చేస్తూ కభేళాలకు తరలించి వధిస్తున్నారని, కొన్ని ప్రాంతాల్లో గోవుల రక్తం ఏరులై పారుతున్నప్పటీ ప్రభుత్వం గో సంరక్షణ చట్టాలను అమలు చేయడం లేదని, గోరక్షకులపై నిరంతరం దాడులు జరుగుతున్నప్పటికీ పోలీస్ యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తనట్లుగా చూసిచూడనట్లుగా వదిలేస్తున్నారని అన్నారు.గోవులు హిందువులకే కాదు యావత్ సమాజానికి అవసరం అని వ్యవసాయ ఆధారితంగా, పాడిపశువుల ఆధారితంగా జీవించే మనందరం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లు, పాలిచ్చే గోవులను, పాడి పశువులను, దూడలను అతి కిరాతకంగా వధిస్తుంటే స్పందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గోవంశ రక్షణా చట్టాలను అమలు చేయాలని, జనగామ జిల్లాలో గోశాల ఏర్పాటు చేయాలని, గోరక్షణా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని, గోవులు పశువుల అక్రమ రవాణా అరికట్టే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని పదకొండు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో సమర్పించారు. కలెక్టర్ అందుబాటులో లేనందున కార్యాలయంలోని సూపరింటెండెంట్ కి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, దుర్గావాహిని, భజరంగ్ దళ్ సభ్యులు పాశం శ్రీశైలం, అంబటి బాలరాజు, చిలువేరు హర్షవర్ధన్, జాన్సీ, బచ్చు బాలనారాయణ, కుందారపు బైరునాథ్, చిక్కుడు నగేష్, సుంచు శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, వేణుగోపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుని కూతురు వివాహానికి రూ, 51,422 కానుక



### బాల్య మిత్రుల కుటుంబ కష్టాల్లో అండగా నిలుస్తాం

ఆత్మకూరు జూన్ 5, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఎస్ ఎస్ సి 1986 బ్యాచ్ బాల్యమిత్రుడు కీర్తిశేషులు కాగితపు రాజశేఖర్ కూతురు స్వాతి -సాగర్ల వివాహానికి పూర్వ విద్యార్థిని విద్యార్థుల తరపున రూ 51422 రూపాయలను పెళ్లి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పూర్వ విద్యార్థుల కుటుంబాలలో ఎవరికి ఏ కష్టం వచ్చిననూ మేము అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెరుమాండ్ల శ్రీనివాస్, ఎగితే లింగన్న, పుల్లూరు శ్రవణ్ కుమార్, పెద్ది రాజు, సముద్రాల రవీందర్, బత్తిని రాజేందర్, మేడిపల్లి ప్రభాకర్, సానగొండ పొట్టి రమేష్, వైనాల శంకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ....



మహబూబాబాద్ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య)ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మహబూబాబాద్ జిల్లా కోర్టుల ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్, జిల్లా కోర్టుల ముఖ్య కార్యనిర్వాహణ అధికారి క్రాంతికుమార్, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ, సీనియర్ న్యాయవాదులు సురేష్ రెడ్డి, కొంపెల్లి వెంకటయ్య, మామిడాల సత్యనారాయణ, తదితరు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

**-పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి.**

**పర్యావరణ పరిరక్షణ భవిష్యత్ తరాలకు మనం అందించే ప్రాణవాయువు.**

**-పర్యావరణం పై ఎందుకి నిర్లక్ష్యం.....**


**ప్రకృతి నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు.**



పర్వతగిరి,జూన్ 05 (మేజర్ న్యూస్ సూర్య ) ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్వతగిరి మండలం ఏనుగలు గ్రామంలో ప్రజ్వల్ ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ... రైతులందరూ మొక్కలు నాటుకోవాలని సేంద్రియ ఎరువులు వాడాలని భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని, అత్యంత విషపూరితమైన పురుగుమందులు హెచ్ హెచ్ పి పురుగు మందులు వాడరాదని ప్లాస్టిక్ ని సమూలంగా నిర్మూలించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. చెట్ల ద్వారానే ప్రాణవాయువు లభిస్తుందని, నేడు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్య త్తులో చెట్లుగా ఎదిగి పర్యావరణ సమతుల్యత పాటించ డంలో దోహదపడతాయని మానవజీవన విధానం కొనసాగాలంటే, అభివృద్ధి సంపదతో పాటు మంచి వాతావరణం, కలుషిత రహిత పర్యావరణం అందించడం చాలా అవసరమని మొక్కలు పెంచక పోతే భావితరాల మనుగడకు ప్రమాదం పొంచి ఉందని ఆయన వ్యక్తం చేశారు, గ్రామప్రజలు స్వచ్ఛందంగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని కాలి స్థలాలు, ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భవిష్యత్ తరాలకు మంచి ప్రకృతిని, సహజ వనరులు అందించే విధంగా కార్యక్రమాలు చేయాలని రైతులతో మొక్కలు నాటించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్ ప్రజ్వల్ టెక్నికల్ కోఆర్డినేటర్ ప్రమోద్ సిబ్బంది నాగరాజు శ్రవణ్ అనిల్ రమాదేవి రాజు గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎంఈఓ కాలేరు యాదగిరి కుమారుడి వివాహ మహోత్సవం...









## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిఈఓ రవీందర్ రెడ్డి,పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల, పార్టీల నాయకులు, అధికారులు..

కేసముద్రం, జూన్ 5, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి,కరుణా దేవి దంపతుల ఏకైక పుత్రుడు నిహార్ వివాహం దస్తరి సుధాకర్,శోభారాణి దంపతుల కనిష్ట పుత్రిక అఖిలతో అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎ బి ఫంక్షన్ హాల్ లో జరిగిన నిహార్ అఖిల వివాహ మహోత్సవానికి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి,పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ,తాళ్ల పూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, మురళీధర్ స్వామి,కళ్లెం వెంకట్ రెడ్డి, నాగనబోయిన వెంకటేశ్వర్లు తోపాటు వివిధ పార్టీల నాయకులు,అధికారులు హాజరై నూతన వధూవరులు నిహార్, అఖిల ను ఆశీర్వదించి ఆ భగవంతుని ఆశీస్సులతో వారు నిండు నూరేళ్లు చల్లంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దేశ బోయిన వెంకన్న, వెలమల భాస్కర్ రావు, మేకల సురేష్ నాయుడు, గుంటి రాంచందర్,కుర్న హరినాథ్,గుండు సురేందర్, ఎదునూరి అశోక్,డి.విజయ్ కుమార్,శరత్, మండల విద్యా వనరుల కేంద్రం స్టాఫ్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, ఎంఆర్పీ మెసెంజర్ బానోత్ బిక్షపతి, ఐఆర్పీ వెంకటరమణ,ఉపేందర్, సీఆర్పీలు నేరెళ్ల పద్మ, సరిత,సుల్తానా,స్వాతి, మురళి పాటు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# ఎస్ ఐ గా పదోన్నతి పొందిన కేసముద్రం వాసి సూరయ్య...



కేసముద్రం,జూన్ 5: మహబూబాబాద్ రూరల్ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఉల్లిరాముల సూరయ్యకు ఎస్సైగా పదోన్నతి లభించింది. మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన సూరయ్య 1989 లో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరాడు. 2012లో హెడ్ కానిస్టేబుల్ గా,2018లో ఏఎస్ఐ గా పొందిన సూరయ్య విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను అప్పటి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డులను సైతం అందుకున్నారు. ఈ క్రమంలో సూరయ్య ఎస్సైగా పదోన్నతి పొందగా,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ చేతుల మీదుగా సూరయ్యకు పదోన్నతికి గుర్తింపు చిహ్నంగా ఇచ్చే స్టార్ ను బహుకరించి అభినందించారు.కాగా సూరయ్య ఎస్ఐ గా పదోన్నతి పొందడం పట్ల గ్రామ ప్రజలు,ఆయన స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## 132/33 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన, భారీ బహిరంగ సభ... జయప్రదం చేయాలని కార్యకర్తలకు మార్కెట్ చైర్మన్ పిలుపు...



కేసముద్రం, జూన్ 5 :ఈ నెల 10, 11 తేదీలలో కల్వల గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం కల్వల గ్రామంలోని మార్కెట్ చైర్మన్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గండి శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ...సప్పిడిగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న 132/33 కెవి విద్యుత్ స్టేషన్ శంకుస్థాపనకు మంత్రులు,ఎంపీ, ఎంఎల్ఏ లు హాజరవుతారని తెలిపారు.విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జెండా నిరుపేద ప్రజలకు అండ అని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరిపై ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు దక్కుతాయని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి,మాజీ ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, నాయకులు గంట బాలకృష్ణ రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, కొమ్మాల జయిందర్ రెడ్డి, పొడేటి దినేష్, ఓరుగంటి శ్రీను, ఓరుగంటి వెంకన్న, ఆరిపెల్లి గుట్టయ్య,తరాల వీరేష్, పోతరబోయిన ఉప్పలయ్య, బొడ్డు భిక్షం, మేక వెంకట్ రెడ్డి, మార్గం గంగరాజు, డొనికెని యుగంధర్, బొగ్గుల చందు, దయ్యాల యాకన్న, వేల్పుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు







## వ్యవసాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

దంతాలపల్లి జూన్ 05( సూర్య న్యూస్) మండల రైతు వేదిక నందు వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.రాంబాబు మరియు క్రాంతి ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి వారు 6 అంశాల పైన ముఖ్యంగా మాట్లాడటం జరిగింది. వాటిలోతక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి రసీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి.పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి.చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి. వ్యవసాయానికి యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్లత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా వంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరుధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు.నీటిని అదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50-60% నీటిని సంరక్షించుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. విత్తనాలు పురుగుమందులు మరియు ఎరువులు కొనేటప్పుడు రైతులు తప్పకుండా రసీదు తీసుకోవాలని, ఆ రసీదులు పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలి, మట్టి నమూనా పరీక్షలు చేపించుకోవాలి. తొలకరి వర్షాలకు జీలుగ వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడం వలస నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు.అదేవిధంగా శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు పాటించి అధిక దిగుబడులు అధిక ఆదాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయదారులకు రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా మంచి సాగు మెలకువలను రైతులకు తెలియజేయాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమానికి తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూగులోతు భట్టు నాయక్ గారు కూడా హాజరు కావడం జరిగింది.అదేవిధంగా ఆత్మ డైరెక్టర్స్ బొడ్డుపల్లి వెంకన్న, ఎల్లు సంజీవరెడ్డి కూడా హాజరు కావడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వివాహిని, విస్తరణఅధికారులు దీక్షిత్ కుమార్ శిరీష ఉదయ్, మండలంలోని వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




కురవి,జూన్ 5 మేజర్ న్యూస్ (సూర్య):పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐటీసీ ఎంఎస్కే సంస్థ కోఆర్డినేటర్ కె రమేష్ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను పురస్కరించుకుని కురవి మండలం తిరుమలాపురం గ్రామంలో ఐటీసీ ఎంఎస్కే భద్రాచలం వారి ఆధ్వర్యంలోని గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సంస్థ కోఆర్డినేటర్ కె రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతా అని జీవితంలో చాలా ముఖ్యమైనది కానీ ప్రతిరోజు పర్యావరణం పరిరక్షణకై మన వంతు కృషి చేస్తే రాబోయే తరాలకు మంచి పర్యావరణ మంచి వాతావరణాన్ని అందించిన వారమౌతాము అని చెట్లు కార్బన్ డయాక్సైడ్ ను పీల్చుకొని ఆక్సిజన్ విడుదల చేస్తాయి నగరంతో పాటు ఊర్లలో కూడా ప్రస్తుతము విషవాయువులు అధికంగా విడుదలవుతున్నాయి వీటన్నింటినీ తట్టుకుని ఎదుర్కోవాలంటే పచ్చదనమే పరిష్కారము చెట్ల వల్ల ఆక్సిజన్ శాతం పెరుగుతుంది కాలుష్యం తగ్గుతుంది వర్షాలు పడడానికి కూడా పరోక్షంగా సహాయపడతాయి అని మన మేధో సంపత్తితో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, ప్రపంచవ్యాప్తంగా పలు పరిశ్రమలను నెలకొల్పుతున్నాము. ఈ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో కోలుకోలేనంతగా వాతావరణం కలుషితమై... పీల్చే గాలి, త్రాగే నీరు, తినే ఆహారం.. అన్నీ కలుషితమవుతున్నాయి మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి ప్రసాదించిన వనరులను అవసరానికి మించి వాడుకుంటున్నాడు.నేటి వేగవంతమైన జీవితంలో వాహన వేగం పెంచుతూ, ఇంధనకోరతకి, ఎయిర్ పోల్యుషన్కు కారణం అవుతున్నాము . కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి విషపూరిత వాయువులు వాతావరణంలో పరిమితికి మించి పెరగడం వల్ల క్రమంగా భూమండలం వేడెక్కుతోంది. అడవులు, జల వనరులు క్రమేపీ తగ్గిపోతున్నాయి. ఈ రకంగా, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన పురోగతి కూడా ప్రకృతి కాలుష్యానికి కారణమవుతోంది. ముఖ్యంగా ఇంట్లో చెత్తను పెంచకండి. సాధ్యమయినంత వరకూ భూమికి మేలు చేసే పనులు చేయండి. మీరు పర్యావరణాన్ని రక్షిస్తే... మిమ్మల్ని ఆ పర్యావరణం కంటికి రెప్పలా కాపాడుతుందిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి , గ్రామస్థులు బండారు సూర్యనారాయణ,కల్లెపు నాగన్న,కోర్ని అనిల్,కొత్తపెల్లి మహేష్,బొమ్మగాని నారాయణ, కల్లెపు అశోక్,కొత్తపెల్లి అశోక్, పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించడానికి సోషల్ వాయిస్ తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య






జనగామ టౌన్ జూన్ 05(సూర్య):-జనగామ జిల్లా కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంగళంపల్లి రాజు అధ్యక్షతన సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మొక్క నాటాడు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సోషల్ వాయిస్ ఫౌండేషన్ మొదటి కార్యక్రమం మొక్క నాటి ప్రయాణించడం ఎంతో సంతోషదాయకం అని, మంగళంపల్లి సారధ్యంలో ఫౌండేషన్ గొప్పగా ఏదుతుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు భాగ్యలక్ష్మి, ఎన్ ఎం ఆర్ గార్డెన్స్ చైర్మన్ రాంరెడ్డి, కర్ణాకర్, వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నల్లా రాహుల్, జె ఏ సినాయకులు తుంగ కౌశిక్, శ్రీహరి, చిటుకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన ముద్దాయికి ఐదు సంవత్సరాల శిక్ష, 1500 రూపాయల జరిమానా...

మహబూబాబాద్ జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య)బాలిక పై అత్యాచారం చేసిన ముద్దాయికి 5 సంవత్సరాల జైలు శిక్ష,1500 రూపాయల జరిమానా విధించిన మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ. నరసింహుల పేట మండలం జయపురం గ్రామానికి చెందిన మూడు సంవత్సరాల పాప పై 30 ఏప్రిల్ 2018 న అత్యాచారం చేసిన వ్యక్తి పై బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 35 /2018 ఫోక్సో చట్ట ప్రకారం ఎఫ్ ఐ ఆర్ చేసి అతని పై పోలీస్ లు చార్జ్ షీట్ ఫైల్ చేశారు. ఫోక్సో సెషన్స్ కేసు నెంబర్ 35 /2019 లో కోర్టు కానిస్టేబుల్ వెంకన్న సాక్షలను హాజరుపరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ గణేష్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ముద్దాయి షేక్ మహబూబ్ పై నేరం రుజువు అయినందున ప్రధాన న్యాయమూర్తి చట్ట ప్రకారం శిక్ష విధించారు.

# సన్న బియ్యం బదులుగా దొడ్డు బియ్యం పంపిణీ



ఇనుగుర్తి, జూన్ 05, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలని ఉద్దేశంతో అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు నెలల రేషన్ బియ్యాన్ని రేషన్ షాప్ ల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేపడుతుండగా ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలోని షాప్ నెంబర్ 3104026 నందు సన్న బియ్యంకి బదులుగా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా సదరు వినియోగదారుడు ప్రశ్నించడంతో తిరిగి దొడ్డు బియ్యాన్ని తీసుకొని సన్నబియ్యాన్ని వినియోగదారునికి అందించడం జరిగింది. ఇదంతా జరిగినప్పటికీ సదరు రేషన్ షాప్ యజమాని బైరు సావిత్రమ్మ అధికారులకు సమాచారం ఇవ్వకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. ఈ విషయంపై స్థానిక తాహసిల్దార్ కుసుమ రవీందర్ మరియు జిల్లా పౌరసరఫరాల అధికారిని వివరణ కోరగా సన్న బియ్యంకి బదులుగా దొడ్డు బియ్యం పంపిణీ చేసే రేషన్ షాపు యజమానులపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకొని లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# పోగుల శ్రీనివాస్ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు



### - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులునల్లు సుధాకర్ రెడ్డి

కురవి,జూన్ 5 మేజర్ న్యూస్ (సూర్య):సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ అస్వస్థత గురువారం ఉదయం మృతి చెందారు.పోగుల శ్రీనివాస్ చిన్ననాటి నుండి సిపిఐ అనుబంధ విద్యార్థి యువజన సంఘాలలో చురుకుగా పాల్గొనీ, గత మూడు దశాబ్దాలుగా డోర్నకల్ నియోజకవర్గంలో సిపిఐ పార్టీలో అనేక పదవులలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు గీతా పనివార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు కొనసాగించారు కొరవి మరిపెడ మండల కార్యదర్శిగా పనిచేసి, ఇప్పుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతూ మరిపెడ దంతాలపల్లి చిన్న గూడూరు మండలాల నిర్మాణ బాధ్యులుగా పనిచేస్తున్నారు.పోగుల శ్రీనివాస్ భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డిలు మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, మిత్రులు అనేక పార్టీలు మారిన, తను నమ్మిన సిద్ధాంతం కోసం తుది విశ్వాస వీడే వరకు సిపిఐ పార్టీలో కొనసాగిన చురుకైన నాయకున్ని కోల్పోవడం సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు.

టి డబ్ల్యూ ఐ జే యు జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్ , గుంటి సురేష్ సిపిఐ కొరవి మండల కార్యదర్శి కరణం రాజన్న బుడమ వెంకన్న కన్నే వెంకన్న పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న నవీన్ వరిపెల్లి వెంకన్న పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.

## వివాహ వేదికపై - పర్యావరణ దినోత్సవ స్పృహ




పాలకుర్తి జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కొంగరి సునీల్ - సంజన ల వివాహం శివం గార్డెన్స్ లో గురువారం జరిగింది. వృత్తి రిత్యా కొంగరి సునీల్ పంచాయతీ కార్యదర్శి గా స్టేషన్ ఘనపూర్ మండలం పాముసుర్ గ్రామం లో పని చేస్తున్నారు.ఈ వివాహానికి జనగామ జిల్లా పంచాయతీ అధికారిస్వరూప,జిల్లా యస్. బి. యం కోఆర్డినేటర్ కర్ణాకర్ ల సమక్షంలో నూతన దంపతులకు పర్యావరణ దినోత్సవ స్పృహ ని క్లాత్ బ్యానర్ ని ప్రదర్శిస్తూ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “ ప్రతీ ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జీవితం కి అలవాటు పడాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత గ్రామాల్ని తయారు చేయాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ లో జరిగే ప్రతీ వేడుకలని ప్రకృతి - పర్యావరణ హితంగా జరిగేలా ఖచ్చితంగా చూసుకుంటామని వారి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘణపూర్ మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు, పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భావితరాలకు మంచి వాతావరణాన్ని అందిద్దాం..

### పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### జనగామ గురుకుల విద్యాలయం (బాలుర) ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస రావు



జనగామ టౌన్ జూన్ 05(సూర్య):-జనగామ జిల్లా పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని రానున్న భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో పర్యావరణాన్ని కాపాడాలని జనగామ గురుకుల విద్యాలయం (బాలుర) ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస రావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురుకుల విద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. నరసింహులు పిడి కిషన్ అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు కేబుల్ఆపరేటర్లు సహకరించాలి..

### ఎన్పిడిసిఎల్ జనగామఎస్ ఈ టి.వేణుమాధవ్




స్టేషన్ ఘనపూర్, జూన్05,మేజర్ న్యూస్(సూర్య):విద్యుత్ ప్రమాదాల నివారణకు కేబుల్ ఆపరేటర్లు సహకరించాలని విద్యుత్ శాఖ జనగామ జిల్లా ఎస్ ఈ టి.వేణుమాధవ్ తెలిపారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని స్టేషన్ ఘనపూర్,పాలకుర్తి సబ్ డివిజన్ల టీవీడిష్ కేబుల్ ఆపరేటర్లు అలాగే ఇంటర్నెట్ కేబుల్ ఆపరేటర్లతో స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఎస్ఈ తంగెళ్లపల్లి వేణుమాధవ్ గురువారం సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్థంబాలపై అస్తవ్యస్తంగా వేలాడుతున్న కేబుల్ వైర్లను,సెటాప్ బాక్సులను ఒక పద్ధతి ప్రకారం అమర్చుకోవాలన్నారు.స్థంబాలపై అస్తవ్యస్తంగా కట్టిఉన్న కేబుల్ వైర్ల వల్ల విద్యుత్ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యుత్ సరఫరా లో సమస్య వచ్చినప్పుడు అది సరిచేయడానికి సిబ్బంది స్థంబాలు ఎక్కే క్రమంలో జారి పడి ప్రమాదాలకు గురి కావడమే కాకుండా ఇతరత్రా సమస్యలు కూడా వస్తున్నాయన్నారు. కొందరు కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ శాఖా అనుమతి లేకుండా రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా అవుతున్న స్థంబాలు ఎక్కి కేబుల్ వైర్లను సరిచేస్తున్నారని అది ప్రమాదకరమన్నారు. టీవీడిష్, ఇంటర్నెట్ కేబుల్ ఆపరేటర్లు తాము వాడుతున్న విద్యుత్ స్థంబాల సంఖ్య, కేబుల్ వైర్ల విస్తీర్ణము తగిన వివరాలు సంభందిత ఏఈ లకు అందించాలన్నారు. అతి త్వరలో అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లను సరిచేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఓ జయరాజ్,డిఈ టెక్నికల్ గణేష్,డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై.రాంబాబు, ఏడిఈ ఘనపూర్ పి.రణధీర్ రెడ్డి,ఏడిఈ పాలకుర్తి శ్రీనివాస్,ఏఏఓ రమేష్, ఏఈ టెక్నికల్ భువనేశ్వరి,ఏఈ రాజవరం జి.లక్ష్మీ నారాయణ, ఏఈ శివునిపల్లి శివకుమార్, ఏఈ జఫర్గడ్ కే.విశ్వసాహితీ,ఏఈ పాలకుర్తి టౌన్ రణధీర్ రావ్,ఏఈ (ఇన్చార్జ్) కొడకండ్ల రాకేష్ సబ్ఇంజనీర్లు సాధన,హరిత విద్యుత్ సిబ్బంది ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, ఎస్ఎల్ఐ లకావత్ రామాచారి,ఎల్ఐ ఒడ్డేపల్లి యాదగిరి లైన్మెన్ వాసం శ్రీధర్,యుగేందర్,నాగరాజ్,అశోక్,అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలు , సంపూర్ణ రుణమాఫీ




### రైతాంగ హక్కుల సాధనకై రైతు సంఘం ఆధ్వర్యంలో బ్యాంకుల ముందు ధర్నా

పాలకుర్తి జూన్ 05 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల పైబడిన అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ చేసి, క్రొత్త రుణాలు ఇవ్వాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ల ముందు గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రమేష్ లకు రైతుల డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ధర్నా ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ రెండు లక్షల లోపు ఉన్నవారికి కూడా రుణమాఫీ పూర్తి రాలేదన్నారు.ఎల్లరాయని తొర్రూరు, పాలకుర్తి సహకార సంఘంలు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ,తెలంగాణ గ్రామీణ బ్యాంకుల ద్వారా మొత్తం మాఫీ అయిన రుణం 47 కోట్ల 60 లక్షల రూపాయలు కాగా ఇంకా 69 కోట్ల 23 లక్షల రూపాయలు రుణమాఫీ కావలసి ఉందని వివరించారు. మూడు నెలల్లో రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పూర్తి రుణమాఫీ చేయక పోవడం ఎందుకని ప్రశ్నించారు.రైతు భరోసా కూడా ఎన్ని ఎకరాలకు ఇస్తారన్న విషయం పూర్తిగా చెప్పకపోగా, ప్రభుత్వం ఏర్పడి మూడు పంట సీజన్ల అవుతున్నప్పటికీ జనవరి కి ముందు ఒకే విడతా గా అరకొరగా మంజూరీ చేసి చేయి దులుపుకుందని తెలిపారు. వానకాలం సీజన్ ప్రారంభం అయినందున రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేసి , రుణమాఫీ కాని వారికి రుణమాఫీ పూర్తి చేసి రైతులందరికీ తిరిగి రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులందరినీ సమీకరించి బ్యాంకుల ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమసత్యం, ముసుకు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, మదార్ , సిహెచ్ . కొమురయ్య ఒగ్గుల కొమురయ్య, బెల్లంకొండ రామ్, గడ్డి సమ్మయ్య, పనికిరా భాస్కర్, బానోతు నరసింహ, నక్క రమేష్, రాపోలు సత్యం, మానుపాటి జంపయ్య, బచ్చు శ్రీలత , తోటకూరి నరసయ్య, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్కంపేట ,పెద్దాపురం, నీరుకుళ్ళలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు







### యుద్ధ ప్రాతిపదికన పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 05 ,మేజర్ న్యూస్ (సూర్య):గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట, పెద్దాపూర్, నీరుకుళ్ళ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి సొంతకల నెరవేరుతుందని, లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూసుకోవాలని అన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశల వారిగా ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చున్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం ఆనందదాయకం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రభుత్వ అధికారులు మండల తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి ఎం శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్ సీనియర్ నాయకులు ఎనక తల రవీందర్ ,మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మాజీ ఎంపీపీలు , మాజీ సర్పంచులు ఏ విజయ హంసాలు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ముద్దం సాంబయ్య ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి , రేవూరి రణధీర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మొదలగు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు